ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1953 సం॥ మేనెల 17-వ తేదీ, ఆదివారము

విజయవాడలో రాజధాని అనంతపురంలో హైకోర్టు

రాయలసీమ శాసనసభ్యులకు విజ్ఞప్తి

శ్రీ పప్పూరి రామాచార్యులు

ఆంధ్ర రాజధానీనగరమును గురించిన నిర్ణయము చేయవలసిన సుముహూర్తము సమీపించుచున్నది ఆంధ్ర శాసనసభ్యులు జూన్ మొదటి తేదీన ప్రత్యేకముగా సమావేశమై ఈ నిర్ణయము కావింపవలెను

ఈ తుది నిర్ణయమునకు మూడు రోజులు ముందుగా అనగా ఈనెల 28 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ మినహా ఇతర పార్టీల శాసనసభ్యులు సమావేశమై ఒక నిర్ణయమునకు రావలెనని శ్రీ సంజీవరెడ్డిగారు ఆహ్వానములు పంపిరి. మూటపలువది ఆంధ్రఅసెంబ్లీ సభ్యులలో 40 మంది మాత్రమే కమ్యూనిస్టులు కావున వారిని తప్ప నిచ్చి తక్కిన నూరుమంది ఒక నిర్ణయమునకు వచ్చినయెడల జూన్ 1 వ తేదీన అధికారిత్యా జరుగు సర్వపక్ష సమావేశములో ఆ నిర్ణయమే తీర్మానముగా రూపొందగలదని సంజీవరెడ్డి గారి యూహ

కమ్యూనిస్టులు ఆంధ్ర రాజధానిని విజయవాడలోనే ఉంచవలెనని ఇదివరకే నిశ్చయించుకొన్నారు. ఆ విధమైన ప్రకటనారమును వారు బాహాటముగా చేయుచున్నారు!

సంజీవరెడ్డిగారును వారి మిత్రులును గూడ విజయవాడనే పరించదలచి యున్నయెడల కమ్యూనిస్టులు లేకుండ ఏర్పరచిన ఆ తొలిసమావేశములో అవసరముండదు కావున విజయవాడ కాకుండ ఆంధ్రరాజధానిగా ఇతర పట్టణం నిర్ణయించడమే ఈ తొలి సమావేశం ఏర్పాటు చేయడంలోని ఉద్దేశమని కులభేదంగా ఊహించవచ్చును.

కమ్యూనిస్టులుకాని ఇతర ఆంధ్ర శాసనసభ్యులు ఈ క్రింద వివరించిన రీతిగా నున్నారు: కాంగ్రెసు 46, ప్రజాసోషలిస్టులు 18, కృషికర్లు 17, కులప్రజాపార్టీ 6, స్వతంత్రులు 18 వీటిలో పెద్దపక్షం కాంగ్రెసుదే ఈ విధాన పక్షాల సభ్యులు 28 వ తేదీ సమావేశంలో ఏకాభిప్రాయమునకు రాగలరా?

ఆ సమావేశానికి హాజరుకానున్న శాసనసభ్యులలో అధికసంఖ్యాకుల అభిప్రాయం మేరకు ఒకనిర్ణయం చేయబడునని కొందము. అధికారిత్యా జూన్ ఒకటవ తేదీన జరుగనున్న సర్వపక్ష సమావేశంలో ఆ నిర్ణయమునకే సభ్యులందరును కట్టుబడి వోటుచేయగలరను నమ్మకమేమి? తక్కినవారి పంగతి ఎట్లున్నను 18 గురు స్వతంత్ర శాసన సభ్యులు సర్వస్వతంత్రులేగదా!

వారిని నిర్బంధించు అధికారబంధన మెవ్వరిచేతి నున్నది

కమ్యూనిస్టు నాయకుడగు శ్రీ టి. జాగిరెడ్డి ఎదటి పార్టీలసభ్యుల తత్వ మెరిగియే కాబోలును రహస్య పుబాలెట్ పద్ధతిలోనే వోటింగు జరుగవలెనని అధ్యక్షునికి వ్రాసుకొన్నాడు రహస్యపువోటింగు ఎనయెడల ఎదుటి పార్టీలలో చాలామంది శాసనసభ్యులు వోటు చేయరని జాగిరెడ్డిగారి భావము

రాజధానీ నగర విషయమై కమ్యూనిస్టుపార్టీ తప్ప తక్కిన పార్టీలలోబహు విధాభిప్రాయములున్నవని అప్పుడప్పుడు వెలువడు ప్రకటనల స్పష్టంచేయుచున్నది కృషికర్ పార్టీ నాయకుడు ఎన్. జి. రంగాగారు తిరుపతి కేంద్రంగా ఆంధ్ర రాజధానిగా చేయవలెనని రాయలసీమ వారికంటె ముందుగా ప్రచారం చేస్తున్నారు. ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు ప్రకాశంపంతులుగారు ఈ విషయంలో పెదవి విరచి ఒక్క మాట కూడా పలుకలేదు సంజీవరెడ్డిగారు అప్పుడప్పుడాయనను కలవగొని సంప్రతించినట్లు వార్తలు వస్తున్నవి అంతేగాని వారు ఏమి మాట్లాడినదీ దేనిని గురించి మాట్లాడినదీ మొదలగు విషయమంతా రహస్యంగా వుంచబడింది. ఇక స్వతంత్రులు తమ అభిప్రాయం వెల్లడింపక తమ స్వాతంత్ర్యం కట్టిగా కాపాడుకొనుచున్నారు

విజయవాడను కమ్యూనిస్టులు కోరుచున్నారు కావున మనమందుకు వ్యతిరేకంగా ఇంకొక నగరమెన్ను కొనవలసి వచ్చడం వ్యామోహమగు కారణం కాదు వారు తప్పటడుగులు వేసినప్పుడు మనము విరోధించిన ప్రజలు మెచ్చవలసి వచ్చినయెడల అంతే ఉద్దేశ్యతగ ఉండదు కొలది యేండ్లలో ఆనగరము ఆ మూడు పట్టణముల వాకలించుకొని గొప్ప నగరముగా కేర్పడగలదు కృష్ణానదీజలమును ఆ నూతన నగరమునకు ఉపయోగింప వీలున్నది ఎందరెన్ని జెప్పినను అదియే రాజధానీ నగర నిర్మాణమునకు తగినస్థలము

రాయలసీమ శాసనసభ్యులు క్రిందట నెలలో మద్రాసునందు చేరి రాయలసీమలో రాజధానీనగరమే యుండవలెనని తీర్మానించినది నే నెరుగుదును కాని, దానికి తగినపట్టణము రాయలసీమలో ఇప్పుడు కనబడుటలేదు తిరుపతిలో ఏనుతులు తక్కువ అది ఆంధ్ర - తమిళ ఐక్యరాష్ట్రులలో నున్నది అది మన రాజధానియైన యెడల తమిళులే దాని యుపయోగమును ఎక్కువగా పొందగలరనుట నిస్సంశయము కాక, తిరుపతిఇప్పుడు దివ్యక్షేత్రమునగానున్నది అది రాజధానియైనచో అందులోని 'దివ్యము' మాయమై వెంకటేశ్వరుడే వసలపోవలసివచ్చును ఎప్పుడు మనము ఆంధ్ర రాష్ట్రంలో చేర నిశ్చయించితిమో అప్పుడే సకల రాష్ట్రవాసుల సౌకర్యాలను గమనించకతప్పదు కావున బహుజనసౌలభ్యములోసరము ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయములను విజయవాడలోనుంచి కృష్ణాతీరమునందు నూతన నగర నిర్మాణమునకు రాయలసీమవాసులంగీకరింపవలెనని ప్రార్థించుచున్నాను సుంకితంటికి విజయవాడ 270 మైళ్లు దూరములో నున్నది విశాఖపట్టణము 500 మైళ్ళ దూరమునన్నది కావున ఏవాటికైనను రాయలసీమవారికి రాజధానీనగరము విజయవాడ ప్రాంతములో నుండుటే అనుకూలము హైదరాబాదు రాజధాని అగుట అందరికి ఇష్టమే

ఇంతేకాక శ్రీబాగ్ ఒడంబడికలోని నిర్ణయములు, ఉత్తరాంధ్రులు మన, రాయలసీమవారును కలసి మెలసి ఐకమత్యమును వృద్ధి పొందించుకొనుటకు ఉద్దేశముతో ఏర్పరుపబడినవి వెనుకబడిన ఈసీమను అభివృద్ధి జెందించుట అందరికిని లాభదాయకమే, కావున నే శ్రీబాగ్ ఒడంబడికలో ఆంధ్ర లో మూడు ప్రధాన నగరము లేర్పడవలసినవి, మూడు ప్రభుత్వ కేంద్రములును వాటిలో బహుళ్కట్టిగా నెలకొల్పవలెనని నిర్ణయించినది పైగా విశ్వవిద్యాలయపు రెండవకేంద్రమును అనంతపురములో వృద్ధి పరచవలసి వున్నది

విశాఖపట్టణములో విశ్వవిద్యాలయం వున్నది అది ముఖ్యమగు రేవుపట్టణము. మున్ముందది ఇండియాలో ప్రధాన వ్యాపారస్థలం కాగలదు విజయవాడ దాని పరిసర ప్రాంతమున రాజధానీ నగరమును నిర్మించవలసిన అవశ్యకతను పైన వివరించితిని ఇంక హైకోర్టును గురించి నిర్ణయము జరుగవలసి యున్నది

రాయలసీమకు హైకోర్టు ఎందుకు, ఇర్వురు ప్రధానవకీలే యుండవలెనని వాదించువారు లేక పోలేదు కాని పాధ్యాపాధ్యములను, బహుజనసౌకర్యమును పాటించవని వాదము కోపమును తెప్పి, స్పర్ధను దియింపజేసి ఉభయ ప్రజల మధ్య విరమత్యమునకంటె మత్సరమును పెంపొందింప గలదు కావున రాజధానిని రాష్ట్ర మధ్యమున నే పెట్టి, మనము హైకోర్టుతో తృప్తిపడి యుండవలసినదిగా ప్రార్థించుచున్నాను

హైకోర్టు నుంచుటకు రాయలసీమలో నొక పట్టణమును నిర్ణయించవలసి యున్నది నేను అనంతపుర వాసిని శ్రేయోతులు సంజీవరెడ్డి, టి జాగిరెడ్డి గారలకు కూడా అనంతపురముతో సంబంధమున్నది వారిద్దరు ఈ పట్టణం గురించి ప్రస్తావించవందున నే నేమనంతపురము గురించి ప్రస్తావింపవలసిన అవసరం యేర్పడినది అతికిలేదు కాకపోతే అనంతపురంగురించి కొంచెం చెప్పెదను

గత గణనమున ఈ పట్టణజనసంఖ్య 32 వేలు మాత్రమే జనాభాలో చిన్నదే దీనినూ, ఈపట్టణము బాల్యములో చాలా పెద్దది 1911 నుంచి దీనిశాఖా నగరములు నిర్మాణమగుచున్నవి తీర్చి దిద్దిన విశాలమగు వీధులతో క్రొత్తభాగములు పారివూరికి మూడు వైపులను నిర్మాణమై ఇప్పుడు వ్యాపించుచున్నవి సముద్రమట్టమునకు 1100 అడుగుల ఎత్తున వున్నది కావున వేసవికోష్ణతకలది ఉష్ణోగ్రత మే నెలలో ఏ పదిరోజులో 107 డిగ్రీలుండును వేసవికాలమున రాత్రి చల్లనిగాలివీచి హాయిగా నుండును మందు వేసవిలో గూడ రాత్రిపు కప్పుకొనక పరుండలేము జూన్ ఆరంభముతో ఎండలు తగ్గి మరల ఏప్రిల్ వరకు మనోజ్ఞముగా నుండును ఈపట్టణం మంచి ఆరోగ్యస్థలము మలేరియాలేదు కలరాబాధలేదు ఆసమ్యా నివారణకు రోగము లిందులేనేలేవు 9 వదరపుమైళ్ల వైశాల్యం గల చెరువు ఈ యూరివంటి తూర్పున నున్నది అందులో ఆరుమాసములు నీళ్లుండును 2500 ఎకరముల పరిపండు మాగాణిభూమి ఈ చెరువుక్రిందనున్నది ఇటీవల నిర్మాణారంభమైన పెన్నాపరు ప్రాజెక్టు పూర్తయిన యెడల పెన్నా నీళ్లు ఈ చెరువుకు ప్రవహించు అవకాశము కలదు పట్టణమునుచుట్టి రెండు యేరులు పారుచున్నవి ఈయేరులు పట్టణముచుట్టి ప్రవహించుచున్నందుక పట్టణంలో ఎక్కడ బావి త్రివ్వినను 15 అడుగుల లోతున మంచినీట ఊటలు పడుచున్నవి ఈయూరా వింటకొక మంచినీటిబావికలదు. కానమంచి నీళ్లు విరివిగా సప్లయిచేయు కొళాయిలు గలవు పండిమేరునుంచి ఆనీళ్లు సప్లయి అవుతున్నవి

అదులతుల రూపాయల వ్యయంతో కడలేరు నుంచి కూడ ఈ పట్టణానికి నీళ్ళు సప్లయిచేసే వీలున్నదని ప్రభుత్వం వారు అంచనావేసి నీటి బావులు త్రివ్వి పరిశీలించినారు కాని ప్రభుత్వ మందుకు ధనమివ్వలేకున్నది ఇది కొరపామిడిదగ్గర నున్న పెన్నానదినుంచి యే ఈపట్టణానికి నీళ్లు సప్లయి చేసే

(8 వ పేజీ చూడుడు)

సాయంత్రం నాలుగుగంటలయింది

రామనగరం సిమెంటుకర్మాగారం యొక్క కాలనీకి చేరిన లేడీస్ క్లబ్బులోని రీడింగురూమును తెరచి సర్వెంట్ మెయిడ్ అచ్చమ్మ, నేలపైన, బెంచీలపైన, టేబిళ్ళ అంచుల్లో పడి తమ అవహాయకస్థితికి రోదిస్తున్నట్టుగా గాలిలో రెపరెపలాడుతున్న దినపత్రికలు, వారపత్రికల్ని టేబిళ్ల పైన బుట్టపంగా పెటి చీపురును పరిచముకొని చెత్త తోయబోతుండగా రోడ్డులో రిక్షా ఆగింది అందులోనుంచీ క్లబ్బు సెక్రటరీ జగదాంబ దిగి, స్లిప్పర్లు టకటక లాడగా చేతివున్న చిన్నపంచిగాలిలో ఒయ్యారంగా ఊపుతూ రీడింగురూము దాకావచ్చి "నీకెన్నిసారు చెప్పాలి అచ్చమ్మా, మూడున్నగంటకల్చి ఈపని పూర్తిచేయాలని నేను తీరా ఇక్కడికివచ్చేసరికి దుమ్మును పొడవులా ఎగ్గొట్టి బాబట్లిన్ ఖరాబ్ చేస్తావ్" అంటూ దుసరపలాడి, అచ్చమ్మ చెత్త తోయడం పూర్తయినతర్వాత లోపలికివెళ్లి కుర్చీలో కూచొని "ఏం అచ్చమ్మా! ఈ చీరలో నేను బాగున్నానా?" అని ప్రశ్నించింది

అదొక పువ్వులచీర అవేం పువ్వులో గానీ మనదేశపువ్వులుగావు ఉన్నట్టుండి చూస్తే ఉష్ట్రపుష్పాలు కనిపిస్తాయి ఆ పువ్వులుకూడా అక్కడొకటి, ఇక్కడొకటి గాక బారులు బారులుగా, రంగురంగులగా ఒక దానిలో మరొకటి పెనవేసుకున్నట్టు న్నాయి జగదాంబగారికి అపాడు చీరమీద ఎందుకు మనసు పడిందో అచ్చమ్మకు అర్థంకాలా ఏనా ఆమె తడుముకోకుండాజవాబు చెప్పేసింది- "ఈ చీరలో మీరు అచ్చం పర్పిస్‌లా వున్నారమ్మా" అని నిజానికి హీరోయినిమోతార పర్పిస్‌కు, క్లబ్బు సెక్రటరీ జగదాంబకు ఎందులో పోలికుందో ఎవరికీ తెలియదు అచ్చమ్మకు అసలే తెలియదు. పదిరోజుల క్రితం జగదాంబ అచ్చమ్మను రహస్యంగా లైబ్రరీలోనికి పిలిచి బీరువా అద్దంలో అప్పటంగా కనపడుతున్న తన ముఖాన్ని చూచుకుంటూ "అచ్చమ్మా! నేను పర్పిస్ లాలేనేమే" అన్నది అచ్చమ్మ తన మామూలు ప్రకారంగా "అబాటచెప్పయాలని రెండు నెల్లనుంచీ అనుకుంటూనే వున్నానమ్మా! మీరేమనుకుంటారో అని చెప్పలేకపోయానమ్మా" అన్నది అంతటితో జగదాంబకు తనే ఆంధ్రా పర్పిస్ పన్నంతధీమా కల్గిపోయింది అప్పటినుంచీ అచ్చమ్మ అవకాశం దొరగానే జగదాంబను టక్కుమని పర్పిస్‌తో పోల్చేయడం నిత్యకృత్యమైంది

విదుగంటలకు ఇంకొక అయిదు నిమిషాలుండనగా, తొమర పువ్వుపైన నీటిచుక్కల్లా ముఖంపై స్వేద బిందువులు జాలువారగా ఛలోక్తులు లలితాదేవి లోపలికివచ్చి మువ్వన్నెల మెకం చర్మంలాటి పువ్వుల చీరలోవున్న జగదాంబను తిలకించి 'అవ్వారే' అని ముక్కుమీద వేలేసుకోబోయి అవాక్కయింగా వుంటుందని మానేసి మాతోరాలై, ఈ సంభ్రమంలో సెక్రటరీకి 'గుడ్ ఈవినింగ్ చెప్పడానికూడా మరచిపోయి కుర్చీలో కూలబడింది లలితాదేవి మాతాకు రైందంటే అందుకు కారణం రెండు వారాలక్రితంఒకవాటి సాయంత్రం జరిగిన సంఘటన అవాడు జగదాంబ ఒక క్రొత్తరకం చీరతో ముసాయైంది క్లబ్బు మెంబర్లందరూ ఆ చీరను 'చార్మింగ్' స్ప్లెండిడ్' అని మెచ్చుకొన్నారు ఆవాటినుంచీ భర్త మనవేధంచి పరిగా ఆదరకం చీ మరొని ధరించి లలితాదేవి క్లబ్బుకు వచ్చేసరికి పది రోజులవాటి అకటుబేట్ చీరస్థానాన్ని ప్లవర్ డిజైన్‌తో పళపళలాడుతున్న మరొక చీర ఆక్రమించుకొంగా ఆమె నిలువునా కృంగిపోవడంలో ఆశ్చర్య మేముంది?

విదున్నరయ్యేసరికి ఒకరిద్దరు తప్ప మిగతా క్లబ్బు మెంబర్లందరూ విచ్చేసారు త్రిపుర సుందరి కొత్త చీరకన్నందుకు జగదాంబను అభినందించి ఆచీర దొరకే అంగడి విలాసాన్ని తన డైరీలో వ్రాసుకొంటూ వుండిగా, లలితాదేవి, ఆమె చుట్టూకూచున్న మరొకవలుగు రెదురుగు పళపళ నవ్వేసారు త్రిపురసుందరి చిరునవ్వులతో జైకీలింపుకుంటుంటే తప్ప ఒక్కచీరైనా కొన్న పాపంతో పోలేదని లలితాదేవి ఛలోక్తిని విసరడమే ఆవవ్వులకు కారణం!

ఇంతలో అచ్చమ్మ కాఫీ మింటకాపెట్టును కోర్టులో కటి పేపరచ్చి, బ్యాట్లను తెచ్చి టేబిల్ పైన పెటగా జగదాంబ సహితంగా మరి ముగ్గురు రంగంనుంచి నిష్క్రమించారు అంతపరకూ అత్తరువాసనలతో ఘుమ ఘుమాయిస్తుండిన ఆరూము జగదాంబ బయటికి వెళ్ళిపోవడంతో లైబ్రరీ నుంచీ వచ్చే పారిజాత కౌలవాసనతో నిండిపోయింది అప్పుడు, పదాజగదాంబను వైశాలికు రాల్లాస్తుతించే త్రిపురసుందరి "నిజమో! అత్తరులను చూచాను గానీ ఈలాటి దెక్కడా చూడలేదబ్బా! మన సెక్రటరీ దిన్ని ఏడకెం నుంచి తెప్పిస్తుందో, ఏమో న?" అన్నది

లలితాదేవికి చదగా లువ వచ్చింది కోపం! "బలే ప్రమాదమైన అత్తరును చూచావులే! ఈలాటిది మా యింట్లో రెండుసీసాలనిండుకూలుగుతోంది దాన్ని బట్టలకు పట్టించుకోవాలంటే ఆడేమావర్మా నాకు మహా చిరాకు" అన్నదామె

అంతేవరకూ ఒక మూలకూచొని పత్రికల్లో బొమ్మలు చూచుకుంటున్న రజ్యలక్ష్మి తలపైకెత్తి కాదా మరి? ఆ అత్తరు వాసనను మీ రెలా సహిస్తారో గానీ వాసుటుకు నాకు అది తగలగానే తలనొప్పి వస్తుంది దమ్మా" అని మళ్ళీ తన పనిలో తాను లీనం కాబోయింది ఇక్కడ రజ్యలక్ష్మిని గురించి ఒకటి రెండు మాటలు చెప్పవలసి వుంటుంది అత్తరును వాడకపోవడం అటుండగా, ముఖానికి పౌడరైనా రాచుకోని ఈమెను క్లబ్బుమెంబర్లందరూ చాటువా, మాటువా 'లీసీ వాటి మనిషి' అంటుంటారు అదీగాక ఈమె ముఖానికి పసుపుపూసుకుంటుందని క్లబ్బులో ఒకవదంతికూడా ప్రబలింది' ఇటవల దాదా దివాన్ రాజ్యలక్ష్మి మగతా వాళ్లందరికీ లోకువై వాళ్లే అపహాస్యానికి పాల్పడింది పాపం! కాబట్టే లలితాదేవి తన సెంతి చెప్పి పొడిచినా ఊరుకున్న త్రిపుర సుందరి రాజ్యలక్ష్మి తన కత్తివాసన తగిలితే తలనొప్పి వస్తుందనేసరికి "నిన్నిప్పుడెవరూ మాట్లాడుంచలేదుతల్లీ! గస్ చిప్పని నీపాటికు నువ్వు పొమ్మలు చూచుకో రాదూ" అన్నది తన ఉడుకుబోతుతనాన్నంతా వెళ్లబోసుకుంటూ రాజ్యలక్ష్మికి నూదిపోటు మాటలు విసరడం చేతకాదు ఏనా ఇతరులు తిన్నమైనా అంటే నూటిగా అవవలసిన మాటల వేయకుండా ఆమె ఊరుకోదు ఈ పారీ కూడా ఆమె యథారీతిగా లేచినిలబడి "అమ్మాయీ త్రిపురసుందరీ? ఇప్పుడు నేనేమైనా నీ తోలికి వచ్చానా? నీ కెందుకమ్మా అంతికోపం! నిజానికి నాకత్తరంటే పరిపడదు అనాట చెప్పేసాను బహా నీలా మరొకరి పల్లనికి అనుపల్లని పొడడమంటే వాళ్ళు పరమ అసహ్యం" అన్నది అంతటితో జగదాంబకు తనే ఆంధ్రా పర్పిస్ పన్నంతధీమా కల్గిపోయింది అప్పటినుంచీ అచ్చమ్మ అవకాశం దొరగానే జగదాంబను టక్కుమని పర్పిస్‌తో పోల్చేయడం నిత్యకృత్యమైంది

విదుగంటలకు ఇంకొక అయిదు నిమిషాలుండనగా, తొమర పువ్వుపైన నీటిచుక్కల్లా ముఖంపై స్వేద బిందువులు జాలువారగా ఛలోక్తులు లలితాదేవి లోపలికివచ్చి మువ్వన్నెల మెకం చర్మంలాటి పువ్వుల చీరలోవున్న జగదాంబను తిలకించి 'అవ్వారే' అని ముక్కుమీద వేలేసుకోబోయి అవాక్కయింగా వుంటుందని మానేసి మాతోరాలై, ఈ సంభ్రమంలో సెక్రటరీకి 'గుడ్ ఈవినింగ్ చెప్పడానికూడా మరచిపోయి కుర్చీలో కూలబడింది లలితాదేవి మాతాకు రైందంటే అందుకు కారణం రెండు వారాలక్రితంఒకవాటి సాయంత్రం జరిగిన సంఘటన అవాడు జగదాంబ ఒక క్రొత్తరకం చీరతో ముసాయైంది క్లబ్బు మెంబర్లందరూ ఆ చీరను 'చార్మింగ్' స్ప్లెండిడ్' అని మెచ్చుకొన్నారు ఆవాటినుంచీ భర్త మనవేధంచి పరిగా ఆదరకం చీ మరొని ధరించి లలితాదేవి క్లబ్బుకు వచ్చేసరికి పది రోజులవాటి అకటుబేట్ చీరస్థానాన్ని ప్లవర్ డిజైన్‌తో పళపళలాడుతున్న మరొక చీర ఆక్రమించుకొంగా ఆమె నిలువునా కృంగిపోవడంలో ఆశ్చర్య మేముంది?

విదున్నరయ్యేసరికి ఒకరిద్దరు తప్ప మిగతా క్లబ్బు మెంబర్లందరూ విచ్చేసారు త్రిపుర సుందరి కొత్త చీరకన్నందుకు జగదాంబను అభినందించి ఆచీర దొరకే అంగడి విలాసాన్ని తన డైరీలో వ్రాసుకొంటూ వుండిగా, లలితాదేవి, ఆమె చుట్టూకూచున్న మరొకవలుగు రెదురుగు పళపళ నవ్వేసారు త్రిపురసుందరి చిరునవ్వులతో జైకీలింపుకుంటుంటే తప్ప ఒక్కచీరైనా కొన్న పాపంతో పోలేదని లలితాదేవి ఛలోక్తిని విసరడమే ఆవవ్వులకు కారణం!

ఇంతలో అచ్చమ్మ కాఫీ మింటకాపెట్టును కోర్టులో కటి పేపరచ్చి, బ్యాట్లను తెచ్చి టేబిల్ పైన పెటగా జగదాంబ సహితంగా మరి ముగ్గురు రంగంనుంచి నిష్క్రమించారు అంతపరకూ అత్తరువాసనలతో ఘుమ ఘుమాయిస్తుండిన ఆరూము జగదాంబ బయటికి వెళ్ళిపోవడంతో లైబ్రరీ నుంచీ వచ్చే పారిజాత కౌలవాసనతో నిండిపోయింది అప్పుడు, పదాజగదాంబను వైశాలికు రాల్లాస్తుతించే త్రిపురసుందరి "నిజమో! అత్తరులను చూచాను గానీ ఈలాటి దెక్కడా చూడలేదబ్బా! మన సెక్రటరీ దిన్ని ఏడకెం నుంచి తెప్పిస్తుందో, ఏమో న?" అన్నది

లలితాదేవికి చదగా లువ వచ్చింది కోపం! "బలే ప్రమాదమైన అత్తరును చూచావులే! ఈలాటిది మా యింట్లో రెండుసీసాలనిండుకూలుగుతోంది

(8 వ పేజీ చూడుడు)

కథానిక:

మెయిన్ స్విచ్

శ్రీ మధురాంతకం రాజారాం

దాన్ని బట్టలకు పట్టించుకోవాలంటే ఆడేమావర్మా నాకు మహా చిరాకు" అన్నదామె

అంతేవరకూ ఒక మూలకూచొని పత్రికల్లో బొమ్మలు చూచుకుంటున్న రజ్యలక్ష్మి తలపైకెత్తి కాదా మరి? ఆ అత్తరు వాసనను మీ రెలా సహిస్తారో గానీ వాసుటుకు నాకు అది తగలగానే తలనొప్పి వస్తుంది దమ్మా" అని మళ్ళీ తన పనిలో తాను లీనం కాబోయింది ఇక్కడ రజ్యలక్ష్మిని గురించి ఒకటి రెండు మాటలు చెప్పవలసి వుంటుంది అత్తరును వాడకపోవడం అటుండగా, ముఖానికి పౌడరైనా రాచుకోని ఈమెను క్లబ్బుమెంబర్లందరూ చాటువా, మాటువా 'లీసీ వాటి మనిషి' అంటుంటారు అదీగాక ఈమె ముఖానికి పసుపుపూసుకుంటుందని క్లబ్బులో ఒకవదంతికూడా ప్రబలింది' ఇటవల దాదా దివాన్ రాజ్యలక్ష్మి మగతా వాళ్లందరికీ లోకువై వాళ్లే అపహాస్యానికి పాల్పడింది పాపం! కాబట్టే లలితాదేవి తన సెంతి చెప్పి పొడిచినా ఊరుకున్న త్రిపుర సుందరి రాజ్యలక్ష్మి తన కత్తివాసన తగిలితే తలనొప్పి వస్తుందనేసరికి "నిన్నిప్పుడెవరూ మాట్లాడుంచలేదుతల్లీ! గస్ చిప్పని నీపాటికు నువ్వు పొమ్మలు చూచుకో రాదూ" అన్నది తన ఉడుకుబోతుతనాన్నంతా వెళ్లబోసుకుంటూ రాజ్యలక్ష్మికి నూదిపోటు మాటలు విసరడం చేతకాదు ఏనా ఇతరులు తిన్నమైనా అంటే నూటిగా అవవలసిన మాటల వేయకుండా ఆమె ఊరుకోదు ఈ పారీ కూడా ఆమె యథారీతిగా లేచినిలబడి "అమ్మాయీ త్రిపురసుందరీ? ఇప్పుడు నేనేమైనా నీ తోలికి వచ్చానా? నీ కెందుకమ్మా అంతికోపం! నిజానికి నాకత్తరంటే పరిపడదు అనాట చెప్పేసాను బహా నీలా మరొకరి పల్లనికి అనుపల్లని పొడడమంటే వాళ్ళు పరమ అసహ్యం" అంటూ రీడింగురూమును విడిచి విసవిస వడిచిపోయింది

"నేనట, మరొకరి పల్లనికిఅనుపల్లని పొడతానట! స్వబుద్ధి లేకపోతదానికి నేనేమీ తలవలా చదువుకోనిదాన్నిగాను పిరికి దానిలా వెళ్లిపోయింది ఇక్కడే వుండివుంటే' చెప్పవుంటే దాన్ని" అన్నది త్రిపుర సుందరి

"ఆ చెప్పదలచుకున్న దేదో నాతో నే చెప్పమ్మా! ఒక వెలప్పుడు సెక్రటరీ జగదాంబ ఒక మూడిముందల కెళ్లిస్ వెనుకోనిపిస్తే, ఆ మరు నాటికల్లా నువ్వు దాన్ని ధరించుకోనిరాలా? అసలు నువ్వు ముందు పేసుకుంటూ వుండిన గడియారాన్ని అమ్మేసి ఈ రిస్టువాచీని తీసింపందుకు? ఆమె ఈలాటిది వేసుకొని వుందనేగదూ!" అని లలితాదేవి తనను పర్యవేక్షించి వున్న పడతులతో "ఏమిటోరూ? ఇదే కదూ ఒకరి పల్లనికి మరొకరు అనుపల్లని పొడడమంటే"అన్నది "అవును, అవును" అని ఆమోదితులు లలితాదేవి వాదాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు

మితిమీరిన కోపంవల్లత్రిపురసుందరి మాట్లాడలేకపోయింది ఆ కోపంలో ఆమె టేబిల్ పైనవున్న పత్రికల్ని చింపివేయబోయింది మన్నగా దువ్వుకొన్న కిరోజాలను చెరుపుకోబోయింది తన చేతిలోవున్న డైరీని లలితాదేవిపైన దుర్వబోయింది కానీ తా విప్పకున్నది స్వగృహంలో గాక క్లబ్బులోనేనీ, ఎదుటవున్నవి భర్తగారేనీ గుర్తించి ఎంతో బలవంతాన మనసును అదుపులోనికి దెచ్చుకొని ఈ లాటి పనులేమీ చేయక, బాడ్ మింటన్ కోర్టువ వువ్వెళ్లిపోయింది

త్రిపురసుందరి వెళ్లిపోయిన తర్వాత లలితాదేవి చుట్టూ కూచున్నవారిలో క్లబ్బులో కొత్తగాచేరిన ఒకామె ఆమెను "ఈ చీర ఎప్పుడు కొన్నారండీ" అని అడిగింది అమాయికంగా ఈ ప్రశ్న ఒక షాక్‌లా పనిచేసింది లలితాదేవిపైన!

* * *

ఆదరోజు సాయంత్రం ఏడుగంటలప్పుడు సిమెంటు ఫాక్టరీకి ఎదురుగా ఉన్న రాలిచెట్టు క్రింద లిరవ్వపైన మిత్రబృందం సమావేశమైంది అవతరించనున్న ఆంధ్ర రాష్ట్రాన్ని గురించిన ఇష్టాగోష్ఠి చప్పలు ఆఖరు ఘట్టంలోవుండగా చెదిరిన క్రాపింగుతో ఊపిన మర్రుతో, గాలిలో ఎగిరిపోతున్న ఉత్తరీయంతో మిత్రులను చేరవచ్చాడు మధుసూదనం అక్కడున్న వాళ్లందరూ "ఏంరా బాబూ! ఆలస్యమన్నావ్" అని పల్కరించారాయన కానీ మధుసూదనం బదులు చెప్పకుండా మోచేతిని తలకిందపెట్టుకొని బట్టి వెలపైన్నే పడుకున్నాడు

"ఏమిట్రా! జ్వరమేమైనా వచ్చిందా?" అన్నారొకరు

"ఆఫీసులో పని ఎక్కువైందేమిం" అన్నారు మరొకరు

"కాదురా ఇదేదో విరహ వేదనలా వుంది" అన్నారు వేరొకరు

మధుసూదనం తటాలున లేచి తూలూని ముఖాన్ని నీరియ 5 గా పెట్టి ఉపన్యాసం ప్రారంభించాడు "మీరు చెప్పిన వాటిల్లో ఏదీ నా ఈ బాధకు కారణం కాదు ఈ బాధ ఈ నాకే పుట్టింది కూడా కాదు బహే యింతవరకూ ఈ బాధను మనసులో నే అనుభవించాను. కాబట్టి మీ రందరూ నేనానందంగానే ఉన్నానను కునే వారు నా స్థితం చెప్పాలంటే నాకూ ఆనందానికి పరకాష్ఠకి స్వర్గానికి ఉన్నంతదూరం మీకు తెలుసు నా ఉద్యోగం విలాటిలో హామీ వ్యయమైన సుమాస్తా ఉద్యోగం నెలకు జీతం ఎనభైకన్నా ఎక్కువలేదు నిజంచెప్తున్నాను, ఈ ఎనభైలో ప్రతి నెలా పలవై రూపాయలు పొదర్లకు స్నేహితులకు కొంగ్రొత్తఫేషన్ చీరలకు వ్యయమై పోతోంది మిగతా పలవై రూపాయలలో పన్నెండ్లా బ్రతకమంటారు? ఆలేడీస్ క్లబ్బు సెక్రటరీ ఏ పుణ్యాత్మురాలో గానీ ఆమె కోటేశ్వరుని కుమార్తయివుండాలి' ఆమెను అనుకరించాలంటే మనకు సాగ్యంకాదని వయారాధియారా చెప్పి చూచాను నా హితబోధ బూడిదలోపోసిన పన్నీరైంది. అదేదో మామిడి పిందెల పెళ్లికైపట, దాన్ని కొనాలంటే పోయిన నెల మూడు వందల రూపాయలు అప్పుచేసాను ఎందరో కాకిదారులు యింటిచుటూ తిరుగుతున్నారు ఈలా వుండి నా బ్రతుకు మీరు తెలివైనవాళ్లు ఈ చిక్కును పరిష్కరించుకోడానికి మార్గం ఎవరైనా చూపిస్తే వాళ్లకు నే నాజన్మాంతం కృతజ్ఞుడినై వుంటాను"

తిరువాత పదినిముసాలవరకూ మిత్రబృందంలో ఎవరుగానీ నోరు తెరవడానికి సాహసించలేకపోయారు మళ్లీ మధుసూదనమే " రందరూ పూర్వజన్మలో సుకృతంచేసుకొన్న వాళ్లు మీ కెవరికీ ఈ బాధ లేవట్టుంది" అన్నాడు

జాగ్రదవం పొమాచెప్పబోయి "లేకేంరా బ్రదర్!" అని మోహనుడు మనిషికావడంవల్ల మిగతా మాటల్ని చెప్పలేకపోయాడు మధుసూదనం తన స్వవిషయాన్ని ఏకరువు పెడుండగా క్రమక్రమంగా విపరీతమైపోయిన ఆతని ముఖాన్ని చూచి, అతడింకా విషయ పరిస్థితుల్లోవున్నట్టు మిత్రులు గుర్తించారు

నిజానికి ఈలాటిబాధను కొద్దిగానో, గొప్పగానో అనుభవిస్తున్నందువల్ల అక్కడున్నవారి మనోభావాలు మీ కర్థమైనట్టే వున్నమాటమాత్రం నిజం! ఎవరికీవారే ఈ సమస్యా పరిష్కారానికి ఉపాయంగానక దిగాలుపడి కూచున్నారు. ఉండిఉండి మధుసూదనమే నిశ్శబ్దానికి భంగంకలిగిస్తూ, ఏవో ఉపాయం స్ఫురించినవాడిలా "ఆ క్లబ్బు సెక్రటరీ ఎవరో మీ కెవరికైనా తెలుసా?" అన్నాడు

"తెలియకేం మనహెడ్ ఆఫాం సెంట్ చంద్రారావుగారి భార్య" అన్నాడు జవాబుదారు

"మనమందరమూ చేరి ఆ మెకొక మహజరు పంపుకుందాం ఇకనొక్క క్షణమైనా కనిపెట్టి మన కుటుంబాల్ని నుల్లచేయకుండా మనల్ని కాపాడవలసిందనీ, ఆమేలుచేసినట్టయితే ఆమె కంతేనా ఋణపడినవా

విజయవాడలో రాజధాని అనంతపురంలో హైకోర్టు

(7-వ పేజీ తరువాయి)

ప్రణాళిక ఇంకొకటి కలదు. ప్రణాళిక వల ఒకటుమందికి సమృద్ధిగా నీళ్ళు ఇపయి కొగలవని, అచ్చట కావులు త్రివిధ ప్రభుత్వం అందవా వేసింది

ఈ యూరు వెలకొల్పబడిన విద్యుచ్ఛక్తి పుత్పాదక కేంద్రంలో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిని ఈపట్టణంచుట్టూ బిడు పైశ్చరకు సప్లయి చేయవచ్చు ఇక్కడనుంచి 20 మైళ్ళ దూరమందున్న పట్టణముకు కూడా ఈ విద్యుచ్ఛక్తిని తీసుకొని పోవుటకు అందవాలు వేయబడినవి

ఈపట్టణంలో ఒక అర్ట్సుకళాశాల, ఒక ఇంజనీరింగు కళాశాల నాలుగు ఉన్నత పాఠశాలలు కలవు మరొక కళాశాల, రెండు ఉన్నతపాఠశాలలను వెలకొల్పవలసిన అవసరమున్నది కాలకలకు ఒక ఉన్నత పాఠశాల, ఒకమధ్యమిక పాఠశాల ఉన్నవి

ఈ పటణంలోని కళాశాల భవనం ఆంధ్రదేశంలోని కళాశాల భవనం లన్నింటిలో పెద్దది. ప్రస్తుతం 1500 మంది విద్యార్థులు విద్య నేర్చుకొంటున్నారు. పటణ మందంతట తారురోడ్డు వేసి మెంటు చేసినపందులు కలవు ఇంకా అనేక పౌకర్యాలున్నవి ఈ పట్టణం హైకోర్టు ఉంచుటకు ఎంతయు తగియున్నదని మనకారముతో గాక, అనేక పట్టణములను చూచి, అనేకుల అభిప్రాయములనువిని చెప్పుచున్నాను

హైద్రాబాదులో రాజధాని నగర మేర్పడి, హైకోర్టును కూడా అక్కడే ఉంచే పక్షంలో కూడా, హైకోర్టు కొరకు ఈపటణంలో నిర్మించే భవనములు వృథాకావు విద్యా విద్యాలయానికి కొండవ కేంద్రం ఈ పట్టణం లో వెలకొల్పవలెనని శ్రీ భాగ్ ఒడంబడికలో చేకలదు పలువురు విద్యావంతుల అభిప్రాయంకూడా యిదే విధంగా నున్నది. కావున హైకోర్టునకై నిర్మించు కునే భవనములు, హైకోర్టు మార్చబడినప్పుడు విశ్వవిద్యాలయపు కళాశాలకు ఉపయోగపడగలవు. ఈ కారణం చేత కూడా ఇతరచోట్ల కంటె హైకోర్టు నీయూరు నిలకొల్పుట యుక్తమని మన విశేయుచున్నాను

కాత్కాలికముగైనటియు, పక్షి పాతముతో కూడినట్టి దృష్టులతో ఆంధ్ర రాజధాని, హైకోర్టుల సమస్యలను పరిష్కరించినచో ఆంధ్రదేశమునకుతీరని అపకారం చేసిన వారమగుదుము పార్టీ లవాలకము లెట్టయిన నుండుగాక ఈ సమస్యలను పార్టీ దృష్టితో చూడకూడదు పార్టీ కట్టుబాట్లు ఈవిషయమున పక్షులను నిర్బంధించ రాదు ఈ విషయంలో పార్టీ పక్షులకు స్వేచ్ఛ ఇవ్వటం ఉత్తమ పద్ధతి

రాయలసీమవారు శ్రీ భాగ్ ఒడంబడికను పాటింపగోరుచున్నారు ఆ ఒడంబడిక మేరకే విశ్వ విద్యాలయం, రాజధాని, హైకోర్టు ఒక్కచోట నే యుండి తవసరం లేదని,అని వేరు వేరు చోట్ల నుండవలసునని వివరించబడినది శ్రీ భాగ్ ఒడంబడికకు విరుద్ధముగా ఆంధ్రసీమవారులు రాజధానిని కూడా విశాఖపటనంలో నే వుంచుటకు పోటు చేసిన యెడల ఉత్తరాంధ్ర వాసులకు ఆ ఒడంబడికను గమనించవలసిన నైతిక నిర్బంధ మేమున్నది? కావున ఒడంబడికను గురించియు, రాయల సీమకు అందుబాటులోనున్న సౌకర్యమును మదినెంచియు, ఆంధ్రరాజధాని విజయవాడలో మంచుటకే రాయలసీమ కాసవ ప్రభువులు పోటు చేయవలెనియు, అనంతపురమున హైకోర్టు నుంచుటకు ఏకలాంఘనలను సమర్థించి పోటు చేయవలెనియు సవినయముగా ప్రార్థించుచున్నాను

గనోక్వెస్
ఉన్నసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి



ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక సంపద

కొత్తపోకడలు-బాధ్యతలు

శ్రీ కం. సత్యనారాయణ

ప్రత్యేకరాష్ట్రం వచ్చేసమయం ఇది

ఆంధ్రప్రాంతంలోగల మంచి పెద్దలు అవలోకనం చేసికొనడం సమంజసం అయితే రాజకీయాలు ప్రస్తుత చర్చనీయాంశాలుకావు కాని ఆర్థికానికి సంబంధించినంతవరకూ చెప్పుకోక తప్పదు

తెలుగుదేశము చారిత్రాత్మికంగా ఒక ప్రత్యేక సంస్కృతిని నిర్మించుకున్నది ఈవాడు అఖిల భారతానికి ఒక సమస్యగా నున్న మతపాషండత్వం ఈ ప్రాంతాల్లో లేదు. తెలుగువారికి దైవిక విషయాలు వారి సుప్త చేతనిత్రగుణాలు. దక్షిణాదిని వెలసిగిన కులతిత్వివిభేదాలూ, నాస్తికత్వం, కొంచెం దిగువని అవదానికి ఉపక్రమించగా, ప్రత్యేకరాష్ట్రంగా విడిపోవడం, అందులో కమ్యూనిస్టు ఉద్యమం, వీటన్నిటివల్ల బాధ్యపడడానికి వీలులేకుండా వస్తుంది

ఏమైనా ఆంధ్రదేశపు ఆధ్యాత్మిక స్వభావం పంకుచితమైనది కాదు. నూతన ఆశయాలకూ, పోకడలకూ ఆహ్వాన మివ్వగల సౌహార్దం గలది ఆంధ్రప్రజానీకం.

ఇంక రాజకీయాలు! కొన్ని సంవత్సరాలు గాజరిగిన "జాతీయోద్యోగాత్మక్రియ సమరంలో దక్షిణ భారతానికల్లా కష్టం ఆంధ్రులదే! అయితే ఏ జాతీయతకు? ఆంధ్రులు పడుంకట్టి ఇచ్చిన రాలు ధారలూనేరో, వారిలో ఆ "జాతీయత" పోయి ప్రాంతీయ పంకుచితత్వం ప్రబలిపోయిందని వాయుపులు ఆక్షేపిస్తున్నారు నిజం నిలకడ మాద కాని తేలదు రాష్ట్రం వచ్చేక వాస్తవం తేలాలి

ప్రస్తుతానికవస్తే ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక స్థోమతు: ఆ నాడి గా గల ధూ ప్యామికంతిప్పు, ఆంధ్రం లో ధన స్థానులు లెఖుకలేరు. ఆంధ్రాబిర్లా కాని, వాడియాలు కాని, మార్వాడీలు కాని, బాటుబోటు చెట్టియార్లు కాని పేరుకులేరు కారణం ఒక్కటే ఆంధ్రులలో వ్యాపారధురీణతకు కొదవ వేస్తు అంతిగా కనుపడదు ఉపరి వందలాది సంవత్సరాలుగా నిలిగిన పరాయిపాలనకు పూనుభూతి చూపిన పాపాన్ని ఆంధ్రులు పోలేరు అయితే ప్రకృతి ఇచ్చిన సంపద కొదవలేదు అది ఈనాటికి మనకున్న మహత్తర సంపద.

ఏర్పడబోయే "జిల్లాలు మూడు తాలూకాల్లోనూ అరుజిల్లాలు ఋతుపవనకాలంగలవి కాగా రాష్ట్రానికి రక్షణ వాళ్ళవంటి కృష్ణ గోదావరి దులు ఈ ప్రాంతాల్లో పారుతున్నాయి వృష్టి ఎల్లా ఉన్నా ఈ నదులు క్రింది పొగుకు ఏమంతిగా లోటుండదు. అంతేగా అవాల్పాటు సంభవిస్తే ఉధియ గోదావరి, కృష్ణ నెల్లూరాజిల్లాల పంటతో ఆ సంవత్సరం అలా ఇలా గడిచే గలంగాని, ప్రక్క రాష్ట్రాలో యాయవారం చేయడం కాని, కేంద్రంపై విస్తారం వెయ్యవలెం గాని చెప్పే వసపరం లేదు

కాని పొయినికి పట్టుకొమ్మయిన రాయలసీమ అభివృద్ధి, వెనుకబడ్డ శ్రీకాకుళం, విశాఖజిల్లాల అభివృద్ధి, అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వానికైనా ప్రథమ సమస్య ఇతర రాష్ట్రాలకు ఆహార పరిపూర్ణ అలా ఉంచి, సగ్గాడు జిల్లాలలో పేకరించ బడే బియ్యాన్నంతటినీ, నమిరించి, పిల్లలకు పంపిణీచేసి ధరలకేగా రాయలసీమ చిదుబిడ్డలు మరోప్రక్క ఎక్కడైనా గమనించాల్సిన విషయం ప్రస్తుతి ఆర్థిక మాంద్యంలో డబ్బుకొరత ఎక్కడా ఉన్నది

ఏతే ఈ విషయంలో శ్రీ రాజాగోపాలాచారిగారు ఒక కొత్తపంథాను చూపలేకపోలేదు మొన్న మే మద రాసు ప్రభుత్వం ఒకేఒకమార్కెట్టులో డబ్బు అప్పు ఎత్తుకోకుండా రాష్ట్రమంతటా అయిదుకోట్లరూపాయిలు అప్పు తీసింది. అయితే ఇల్లాంటి విషయాల్లో విభిన్నవైఖరీలుగల రాజకీయ పక్షాలు హంగామా పమిష్టి ప్రయోజనాలకు సహకరించాలి లేకపోతే రాష్ట్రానికే కాకుండా ప్రజలకి ద్రోహం చేసిన వారౌతారని చెప్పవలసరం లేదు ఏతే కేంద్రప్రభుత్వంమాత్రం చూస్తూ ఊరుకుంటుందా? తమకు పాధ్యమైనంత వరకూ దైనందినసహాయం చేయవచ్చు కాని పైకంగా ఆంధ్రులు తమకు తామే సహాయం చేసికోవలసిన సమయం వచ్చేసింది

భూసంస్కరణ కొత్తపోకడలు

ఆధునిక ఆర్థికసిద్ధాంతాలకూ రాజకీయసిద్ధాంతాలకు అవినాభావ సంబంధంవల్ల పడ్డిరోజులిని ప్రజాస్వామిక సిద్ధాంతాలకు ఒకదేశంలో ఒక అర్థం చెప్తే, మరొకదేశంలో ఇంకోలాగ అర్థం చెప్పవుంటారు. భారతదేశంలోని సామాజిక సిద్ధాంతాలు చాలా సునిశితమైనవి అధికారంలో వున్న కాంగ్రెసు (Plamned Economy) నిర్దిష్ట ఆర్థికాన్ని అమల్లో పెడితే, పోలిస్టుపార్టీ మరోకపెట్టుదిగి పరిశీలనంతిటినీ జాతీయం చేయ్యాలంటుంది ఇదేంకాదు, దేశానికి ఆర్థికంగా పట్టుకొమ్మయిన వ్యవసాయ పరిశ్రమలో విప్లవాన్ని తీసుకురావాలని కమ్యూనిస్టుపార్టీ అంటూనే ఉన్నది కాని, ఈ రాజకీయసిద్ధాంతాలన్నీ వ్యక్తిగతస్వాతంత్ర్యాన్ని కాపాడేవే కొన్ని భారతీయసంస్కృతిని ఎదుర్కొని పరిపుష్టంకావలసివచ్చింది.

ఏర్పడనున్న ఆంధ్రప్రభుత్వం ఎదుర్కొన వలసిన ముఖ్య సమస్య భూ సంస్కరణ. అయితే రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఈ సమస్యను ముందుకు తోయడం అసాధ్యం భారతి ప్రభుత్వ విధానం ఇప్పటివరకూ పనికరిస్తే అధికోత్పత్తి చేసూ అభివృద్ధి పథకాలను అమలు జరపడం ముందుపని కాని రాజకీయ పక్షాలు స్వప్రయోజనాలకి "సంస్కరణలు వినా అభివృద్ధి దుర్లభం" అని ముందు వెనుకలకు ప్రభుత్వాన్ని ఊపవచ్చు ఈ వాదు పైనాలో కమ్యూనిస్టు విజయానికి కారణం వ్యవసాయిక విప్లవం గనుక, తమ విధానాల అంతిని తెలుపుకోడానికి ఆంధ్ర రాష్ట్రాన్ని కదనరంగంగా, భారతి కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించుకోవచ్చు

అందువల్ల తక్కిన రాష్ట్రాలకంటే ఆంధ్ర రాష్ట్రంలో ప్రణాళిక అమలు జరపడంలో భారతి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసికోవచ్చు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి పథకాల అమలులో గల తిప్పాట్లు దేశ పథకాల తీరుకే నిర్ణయిస్తాయి కారణం పైన పేర్కొన్నట్టు ఆంధ్రరాష్ట్ర ఆర్థికం ముఖ్యంగా వ్యవసాయికం అదే భారతదేశ ఆర్థిక స్వరూపం కూడా

ఈ భూ సంస్కరణలలో ముఖ్యమైన మూడు విషయాలు దృష్టిలో ఉంచుకోబడ్డాయి 1 నికర్తి, 2 ఒత్తిడి తగ్గించడం, 3 అతి త్వరలో వచ్చే మార్పులకు అనుగుణంగా ఉండుట

ఏమైనా కొత్త రాష్ట్రంలో భూ సంస్కరణలు దీర్ఘకాల వాయిదా వేయడం సాధ్యంకాదు రాజకీయ వాతావరణం మారిపోయింది అభివృద్ధిపథకాల అమలుతోనూ, భూ సంస్కరణలతో ఒకేపారి ప్రజల నిద్దరం కావలసి రావచ్చు ఈ రెండు మహా యజ్ఞాలకు జయం చేకూర్చినవాడు ఆంధ్ర జాతి చరిత్రార్థ మైనట్టే

(1) రాష్ట్రంలో ఏ సంస్కరణైనా, ముందు వ్యవసాయ పరిశ్రమను బాగా బలిష్టం చెయ్యాలి కృష్ణా గోదావరి డెల్టాల వ్యవసాయ పరిశ్రమకు రాయలసీమ శ్రీకాకుళం విశాఖ జిల్లాల వ్యవసాయ పరిశ్రమకూ పోలిక లేదు

(2) అటూగే ఏ అభివృద్ధి పథకమైనా ముందు రాయలసీమ మంచిని కోరినదై ఉండాలి అల్లాంటి అవకాశాలు ఈ ప్రాంతానికి కల్పించగలది కృష్ణా పెన్నాదు పదులే అయితే ఈ నాడు కృష్ణా పెన్నాదు ప్రాజెక్టు అంటే తెలుగు వారికి చెప్పరాని అపమ్యాం దానికి కారణాలూ లేకపోలేదు కాని స్వరాష్ట్రం వచ్చాక ఈ ప్రాజక్టును పునరాలోచన చేసికొనవలెను కృష్ణా నది క్రిందనున్న రైతులపాను హక్కులు రాయలసీమ కొరకు కట్టే ఏ ప్రాజక్టునైనా అడ్డురాదని విశ్వసించాలి

(3) ఇంక అమలు జరుపబోయే సంస్కరణ విధానం అతి త్వరలో వచ్చే మార్పులకు అనుగుణంగా ఉండాలి ఉదాహరణకు ఒక కారణం చెప్పాడ్డు ఒక్కొక్క ప్రాజక్టు నిర్మాణం పూర్తయ్యే వరకే దాని క్రింద కూలుకోకవచ్చే భూముల విలువ విపరీతంగా హెచ్చుతుంది

పారిశ్రామికాభివృద్ధి

భారతదేశ పంచవర్ష ప్రణాళిక మిశ్రమ విధానం (mixed economy) అమలు జరుపబడుటకు నిశ్చయించ బడింది సుదీర్ఘమైన ఈ ప్రణాళిక పరాంశం వ్యవసాయాభివృద్ధి కాని వ్యవసాయ పంపక్రణలవల్ల వచ్చే సాంఘిక మార్పులను తట్టుకొనగల పారిశ్రామికాభివృద్ధి ప్రణాళిక అంతగా పటించుకోలేదు అలాంటి అభివృద్ధి ఖర్చువ్యాపారానికి (private enterprise) విడిచిపెట్టబడింది

మొన్నటి జనాభా లెఖ్ఖలను బట్టి దేశంలోని అత్యధిక సంఖ్యాకులు పల్లె ప్రాంతాల్లో కూలిపని చేసుకొనుచున్నట్లు తేలింది కాని స్వతంత్రమతాలు కూడా హెచ్చయినట్టు చెప్పబడుతుంది

(2) రేపాచ్చే భూ సంస్కరణల ముఖ్యాశయం వ్యవసాయ వృత్తి పై నున్న ఒత్తిడి (pressure on land) ని తగించగలదిగా నుండాలి అంటే అధిక సంఖ్యాకులైన పల్లె ప్రజల జీవనోపాధియైన వ్యవసాయ వృత్తి విమార్చి, వారికి ఫ్యాక్టరీలలోనో, కర్మాగారాలలోనో, యింకో విధంగానో వృత్తులు కల్పించాలి అలా జరగడానికి పరిశ్రమలు విస్తరణ కావాలి అప్పుడే వ్యాపకం (employment) కూడా హెచ్చుతుంది

నూతన ఆంధ్ర రాష్ట్రంలో గల పరిశ్రమలేవో పైన పేర్కొనబడింది వీటి నిజస్వరూపం యింకా యిలా ఉంది

పెట్టుబడి

(1) పరాయి పెటుబడి జపషవారి పరిశ్రమలోనూ, పుగాకులోనూ

(2) ఇతర రాష్ట్రాల పెట్టుబడి బాకా నిర్మాణం, పంచదార, మెంగనీసు మొదలగు వాటిల్లో

(3) ఆంధ్రులపెట్టుబడి సిమెంటు, పంచదార యితర చిల్లర పరిశ్రమలలోనూ

(4) జాతీయపెట్టుబడి రాజమండ్రి పేపరుమిల్లు (!)

పైన చెప్పబడ్డ వాటిల్లో ప్రభుత్వం వెంటనే శ్రద్ధతీసుకొనవలసిన పరిశ్రమలు జపవార, పంచదార, మైకా మెంగనీసు గనులు కేంద్ర ప్రభుత్వానికి పరిధియైన భోగట్టా ఈ పరిశ్రమల గురించి యిస్తే ప్రభుత్వానికి ప్రజలకి యెంతైనా లాభిస్తుంది గనుల నుండి తీసిన ముడిఖనిజాలు రాష్ట్రంలో నే భిద్రపరచే పరిశ్రమలను నిర్మించాలి భారతదేశం అంతటికీ అత్యధికంగా పుగాకుపండించే ఆంధ్ర ప్రాంతంలో నే సిగరెట్ల తయారీ అవాలి రాయలసీమలో పంచే ప్రతి యితర రాష్ట్రాలు పెప్పుపైలు ఫ్యాక్టరీలుకూగాక రాష్ట్రంలో నే ఫ్యాక్టరీలు నిర్మిస్తే ఈ నాటి చేనేత కార్మికులకు వ్యాపకం కొంతి కల్పించి వారి సమస్యను కొంతి వరకు సరిపెర్చడమౌతుంది

విశాఖపట్నం మేమో పారిశ్రామికంగా అభివృద్ధి పొందుతుంది, కాని ఆ పూల్లో మధ్యతరగతి జీవనం బాగా దుర్లభిమౌతుంది ధరలు మిన్నుముట్టుతాయి. ప్రభుత్వం కొంచెం శ్రద్ధ వహిస్తే, ధరలు తగ్గించగల ప్రయత్నానికి తోడ్పడి తద్వారా డబ్బు విలువ హెచ్చుతుంది, భిత్యాలు చాలదని ఆవేశపడనవసరముండదు

విశాఖపట్నం హార్బరువాణా!

ఆంధ్రదేశంనుంచి బొంబాయి బల్లంకేసి చుట్టూ తిప్పి ముక్కుచూపాలి తూర్పు పశ్చిమ కోస్తాలు కలిసేమార్గం మద్రాసునుంచి బొంబాయి పున్న రైలుమార్గమే కాని విశాఖపట్నం నుంచి బొంబాయికి తిన్నగా కలిపే రైలుమార్గం అవశ్యకత ఎంతైనా ఉంది కొత్తగా రాజమండ్రినుంచిగాని కొత్త బలసనుంచిగాని, ఏజన్సీద్వారా ఒక మార్గం వేస్తే హైదరాబాదు అతి తక్కువ దూరంలో చేరుకోవచ్చు ఇది ఇదివరకు పైనాను అన్న దే హైదరాబాదు ఆంధ్ర ప్రభుత్వాలు ఇలాంటి మార్గం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలో చేర్చాలి ఒత్తిడి చెయ్యాలి

విశాఖపట్నం హార్బరుకు 'హింటర్ లేండు' విస్తీర్ణమైనది, ముఖ్యమైనది (ఒరిస్సా, మధ్యప్రదేశ్, హైదరాబాద్,ఆంధ్ర) విశాఖపట్నానికి బొంబాయి కలిపితే విశాఖపట్నం హార్బరు పోటాపోటీగా అభివృద్ధి పొందగలదు బొంబాయిరేవుకుగల ఎగుమతి దిగుమతి వ్యాపారంలో గల దొమ్మి ఈ విధంగా తగ్గుతుంది విశాఖపట్నం పోర్టుట్రస్టు నిర్మించాలి కొత్తదాకులు కట్టాలి

పూహపంగలవారు కొత్త షిప్పింగు కంపెనీలు స్థాపిస్తే తూర్పుకోస్తా తీరువలన్నీ పారిశ్రామికంగా వృద్ధిచెందుతాయి ముఖ్యంగా బందరు, కాకినాడ తీరులు వ్యాపార స్థాయికి రాగలవు

కృత్తి విద్యలనిచ్చే కేంద్రాల సంఖ్య హెచ్చింపాలి అనంతపురం, కాకినాడలలో ప్రస్తుతం రెండే ఇంజనీరింగుకళాశాలలు ఉన్నాయి, వెంటనే తగినపని చెజవాడ, విశాఖపట్నంలో మరి మూడు స్థాపించడం కార్యం అట్లాగే వైద్యకళాశాలల సంఖ్య హెచ్చాలి రేపర్చి కేంద్రాలు కొన్ని ఆంధ్రాలో కూర్చడమో, కొత్తవి స్థాపించడమో జరగాలి

పైన చెప్పబడ్డ వ్యాపార కేంద్రం వెంటనే ఆంధ్రాలోగల బిజినెస్ ప్రముఖులు ముందుకువచ్చి చెజవాడలో స్థాపించాలి కావలసిన పౌకర్యాలకు ప్రభుత్వం బాగ్దానం ఇవ్వాలి

ఆంధ్రరాష్ట్రంలో విదేశ స్థావరం అయిన "యూనాం" ఒకటి వేధించేలాగుంది అల్లాగే భద్రావలం ద్వీపమైనది

నూతనరాష్ట్ర రాజధాని ఇంకా నిర్ణయం కాలేదు! రాజకీయ పేత్తలు దూరదృష్టితో తప్పక విజయవాడను శాశ్వత రాజధానిగా ఎన్నుకొనగలరని విశ్వసించవచ్చు హైదరాబాదులో గల తెలుగు ప్రాంతాలు హైదరాబాదుపట్నంతోనే పోవు రావచ్చు కాని విజయవాడ రాజధానిగా కావడానికి హైదరాబాదు పట్నం అడ్డు రావచ్చు పరిమేయుంది? చెజవాడకు రాజధాని కాగల లక్షణం ఉంది విశాలాంధ్ర అద్దదంద్రాకారంగా, తూర్పుకోస్తా వ్యాపంగాఉంటే, చెజవాడ పరిధైన కేంద్రం

నూతన ఆంధ్రరాష్ట్రంలో వాయకులపైనా, ప్రజలపైనా చాలా జటిలమైన బాధ్యతలు ఉన్నాయి కనించి పురోగమించాలి దేశ జాతీయతను సంస్కృతిని నిలుపుకోవలెను

జననీ జన్మ భూమిశ్చ
స్వర్గాదపి గరీయసీ.

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

మేనెల 17 వ తేదీ మొదలు
-వ 23 తేదీ వరకు

గ్రహస్థితి

రవి, కుజ, గురులూ, 20 నుండి బుధుడూ (వృషభం) శుక్రుడు (మీనం) వక్రగతి (కన్య, కాపువు మకరం) చంద్రుడు (మిధున, కటక, సింహ, కన్యల్లో)

రాశ్యంతర గ్రహయోగములు

17 రవి-శుక్రులు (యుతి) 19 బుధ, శని (షడష్టకం)

మార్కెటు మార్పులు

17 రవి-శుక్రులు యుతి అన్ని వాయిదా మార్కెట్టులలోనూ మందాన్ని సూచిస్తుంది ఈ మందం వారాంతం వరకూ మార్కెట్టును ఇరువైపుల నూపుచూ నిలవవచ్చు పండి బంగారాలూ, జారిల్లాప్రత్తి, అనుదాలూ వారాంతంలోగా తిగ్గును గమనించి కొనినిలువయుంచుకొనవడం లాభకరం

మిలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వ పాదం)

ఈ వారంలో గురు, శుక్ర, శనుల అనుకూలాలు వ్యాపార వృత్తుల్లో (ప్రధాన, అప్రధానోద్యోగాలు) అనుకూలత అగపడదు వ్యవహార విషయాల్లో చిక్కులు పెరుగుతాయి పవిత్రమైన ఆలోచనలు చేస్తారు ఆరోగ్యం కూడా చేటుగాయుంటుంది కుటుంబ పరిస్థితులు ఇరువైపులా యుంటవి ప్రయాణ పరిష్కారాలు 17, 23 ల్లో జరుపుకోవడం మంచిది

వృషభం (కృత్తిక, 2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో శుక్రుడుమాత్రం అనుకూలుడు ముఖ్యగ్రహబలం అనుకూలంగా అగపడకపోయినా మామూలుగా జరగవలసిన కార్యక్రమాలు లోటులేమీ కలుగదు సంఘంలో వివాదాలుకలుగుతవి. రావలసినవి ఏవీ చేతికిరావు అందువల్ల మాటదక్కించుకొనడం కష్టంఅవుతుంది విద్యల ఆరోగ్యం గురించి కొంతజాగ్రత్త 17, 18 లో అవసరంకొద్దుచ్చు ప్రయాణ పరిష్కారాలూ మారినయత్నం 19 జరపండి.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర) పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 19 వరకు బుధుడు మాత్రం అనుకూలుడు. ముఖ్యగ్రహబలం మీకు అనుకూలంగా లేదు మనస్సునకు విశ్రాంతియుండదు ఎటు పోయినాఆపశకునాలూ ఏది చేయబోయినా అటంకాలూ ఎక్కువగా యుంటవి ఇంఘంలో మీ గౌరవ హోదాలకు దెబ్బ తీయవలెనని వారి సంఖ్య పెరుగుతుంది పిల్లు రాబడి తగ్గడానికి తోడు ఖర్చులకూడా ఎక్కువగా యుంటవి 21, 22 ల్లో ప్రయాణ పరిష్కారాలు జరుపవద్దు

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో ముఖ్యగ్రహబలం అంత మీకుఅనుకూలం కాదుగ్రహసహకారతికి తోడు దశాభుక్తులు కూడా పరిగాయుంటే ప్రస్తుతం మీకు లాభదాయకమైన కాలం మీరుచేసేయోచనలు ఉదారమైనవి ఫలమందికి మేలు కూర్చే వ్యవహారాలలో విజయం సాధించకలుగుతారు రాజకీయరంగంలో ప్రవేశం కలవారికి కూడా యోగకాలం ఆరోగ్యం పరిగాయుండదు ఖర్చులు ఎక్కువగానే యుంటవి ప్రయాణపరిష్కారాలు వారాంతంలో ఎక్కువ లాభకరం

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో రవికుజబుధ శుక్రులు అనుకూలురు. గ్రహసహకారతి గల వారంలో కార్యాన్ని ఎక్కువ అతిముఖ్యమైన దూరప్రయాణాలు చేయకలుగుతారు సుఖోజ్జ్వలమైన వస్తువులూ దృశ్యాలూ చూస్తారు వృత్తిలో ఆదాయం పెరుగుతుంది ఉద్యోగాదుల్లో పైఅధికారులతో కొంతి హార్దిక కలిగి యుండడం మంచిది 18, 19 లలో చపలత్వం యుంటవి వారాంతంలో ఆరోగ్యభంగం ఆలాభంగం

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో గురువూ 19 వరకు బుధుడూ అనుకూలురు. గ్రహబలం అనుకూలంగా లేనప్పుడు ఏదోయొక విధమైన (మానసికంగానూ శారీరకంగానూ) బాధలు పెరుగుతూనే యుంటవి ఇంటి ఆర్థికాలలో కొన్ని యెడిదుడుకులు కష్టపడి పనిచేసి తప్పటికి ఉద్యోగవృత్తుల్లోనో సంఘంలోనో కొత్తతిక్కులూ మార్పులూ చెలరేగుతవి రాబడియొకటికి ఖర్చులు పదికాని గౌరవానికి లోటులేకుండా జరుపుకోగలుగుతారు 19 ప్రయాణ పరిష్కారాలకు మంచిది

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 20 నుండి బుధుడు మాత్రం అనుకూలుడు అష్టమవ్యయాల్లో శుక్రబలం పలుమారు ఆరోగ్యభంగాన్ని కలిగిస్తుంది బాధా ధైర్యసాహసాలతో అగిలిపడక మనకాపుండా ఎదుటివారికి లొంగిపోవలసిన మార్గాలకు లాగుతుంది వృత్తిలో హోదా గౌరవాలు లోటు లేకపోయినా జేబులోనూ పంతృప్తి కలగదు రాబడి తగ్గుతుంది 17, 23 ల్లో ఆరోగ్యభంగం ఆలాభంగం ఎక్కువ 21, 22 ల్లో ప్రయాణ పరిష్కారాలు జరుపవద్దు

వృశ్చికం (విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో గురు-శుక్ర-శనులు అనుకూలురు 20 మధ్యాహ్నం వరకూ ఆరోగ్యం మధ్యమంగా యుంటుంది చిక్కు ఆలోచనలవల్ల మనస్సు స్థిమితంగా యుండదు తిరువాతి హోదాగల మనుష్యులద్వారా వ్యవహారాలలో చిక్కులు పద్దుకొనవలసుగుతాయి వ్యాపారవృత్తుల్లో ప్రథమంలో అగపడిన పట్టుగోగ అవుతుంది వారాంతంలో ప్రయాణం జరుపండి.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ, 1 వ పాదం)

ఈ వారంలో రవి-కుజ బుధ-శుక్రులు అనుకూలురు. గ్రహబలం ఎక్కువగా యుండడంవల్ల పరస్త్రీరాస్తి అభివృద్ధి ప్రయత్నాలు సుముఖంగా యుంటవి సంఘానికి సంబంధించిన బాధ్యతగల వ్యవహారాలలో విజయం కలుగుతుంది. రాజకీయాల్లో ప్రవేశం కలవారికి యోగకాలం మనస్సునకు విశ్రాంతి యుండదు పెద్ద పెట్టుబడులకు పాల్పడ్డ లేమనుకు యింకా అవకాశం లేదు ప్రయాణం వారాంతంలో

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గురు-శుక్రులూ 19 వరకు బుధుడూ అనుకూలురు శుభగ్రహబలతి బాగాయుండడంవల్ల శుభపుణ్యకార్యాల విరాటంకంగా జరుపకలుగుతాయి. ఉష్ణాతిశయంవల్ల కుటుంబాలూ దర్శభాగాలూ ఏర్పడవచ్చు ప్రత్యేకలేక్ పెద్ద పెటుబడులు ప్రస్తుతం ఆపడం మంచిది ఆప్రవరం లో కొందరివల్ల చేదీలు కలుగుతవి ఇతరులతో కొంతి శ్రమపడక తప్పదు 17 ప్రయాణం లాభకరం

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో శుక్రుడూ 20 నుండి బుధుడూ అనుకూలురు అష్టమ అర్థాష్టమ ప్రదేశాలలో శుభగ్రహబలం ఎటూ కదలవిన్నారు కాని తొందరలు ఎక్కువగా యుంటవి మనశ్శాంతి కొంతి తగ్గుతుంది ప్రయాణంవల్ల సౌఖ్యం కలుగదు కుటుంబపరిస్థితులు యొకవైపూ ఉద్యోగ వృత్తులు మరొకవైపూ లాగుతవి మనస్సు చెదరకుండా చూచుకొనడం మంచిది పరిష్కారాలు 17, 18 ల్లో లాభకరం 20 మిత్రులను కలుస్తారు.

మీనం (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో రవి-కుజ-శుక్రులు అనుకూలురు ముఖ్య గ్రహబలం యిరువైపులా యుండడంవల్ల కుటుంబంలో ఖర్చూ యించుమించు సమానంగా యుంటవి ఆస్తిసంబంధమైన చిక్కులు తగ్గుతవి కుటుంబ సౌఖ్యతలు పెరుగుతవి దూరప్రయాణావశ్యకత తగ్గుతుంది. 21, 22, 26 ల్లో ప్రయాణ, పరిష్కారాలు జరుపండి.

గమనిక

ఈనెల 15 వ తేదీ ఆంధ్రపత్రిక 2 వ తేదీలో ఎలూరు పురపాలక సంఘం అధ్యక్షునిపై అవిశ్వాసం అన్నా తీర్మానిక ప్రకటించబడిన పాలీల 14 మంది పురపాలక సంఘసభ్యులు ప్రతిపాదించనన్నది అభిప్రాయపతీర్మానంగాని అవిశ్వాసతీర్మానం గాదని పాఠకులు గమనించ ప్రార్థితులు

మెయిన్ స్విచ్

(7 వ పేజీ తరువాయి)

గా పుష్కలిస్తాడు! మన్నించాలి పదిపా! తమ్యా నాకు ఆఫీసులో పని ఎక్కువైపోయింది ఆ విషయం మా అన్నయ్యకుకూడా తెలుసు"అన్నాడు ఏకాంబరం

"అవును జగదాంబా! ఇప్పుడు ఏకాంబరం జవరల్ మా నేజరుకు పర్సనల్ సెక్రటరీ" అన్నాడు చంద్రారావు

"ప్రమోషను దొరికేకూడా మనిషికి పీజాపితపం పోలేదు" అన్నది జగదాంబ తన ఎదుటవున్న గోడను చూస్తూ

"అవునోయీ ఏకాంబరం మాదు రూపాయల జీతగాడివి, పైగా బ్రహ్మచారివి నీ కంతకన్న ఏ ఎప్పుడూ ట్వీడ్ స